TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 23 గురువారం 3 - 10 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in




## డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్

# రూపకల్పన

- 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే
- నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (అక్టోబర్ 2) : కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన పక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందు పర్చనుంది. ఈ మేరకు గురువారం

2లో

## ప్రజల భాగస్వామ్యంతోనే

# స్వచ్ఛ భారత్

- ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి
- స్వచ్ఛభారత్ స్ఫూర్తిని బలోపేతం చేద్దాం
- విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, (అక్టోబర్ 2) : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని

2లో



## కొండా సురేఖ ట్రోలింగ్‌పై జగ్గారెడ్డి

# స్పందన



హైదరాబాద్ (అక్టోబర్ 2) : సోషల్ మీడియాలో మంత్రి కొండా సురేఖను కించపరుస్తూ ట్రోల్ చేయడంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పుడు ట్రోలింగ్‌ను ఖండిస్తున్నట్లు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి

2లో

# గాంధీ, శాస్త్రిలకు కెటిఆర్ నివాళి

- కాంగ్రెస్ పాలనపై గాంధీలు స్పందించాలని సూచన



హైదరాబాద్, (అక్టోబర్ 2) : కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీనుల పట్ల కర్కశత్వంతో వ్యవహరించాల్సిన అవసరం లేదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ

2లో

# కొత్త ఇంటికి

## మారనున్న కేజ్రీవాల్



న్యూఢిల్లీ, (అక్టోబర్ 2) :ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆప్ జాతీయ కన్వీర్ అరవింద్ కేజ్రీవాల్.. కొత్త ఇంటికి మారనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. అక్టోబర్ 4వ తేదీన కేజ్రీవాల్ తన కుటుంబంతో కలిసి కొత్త నివాసంలో అడుగు పెట్టనున్నారు. అందుకోసం ముఖ్యమంత్రి అధికారిక బంగ్లాను అదే రోజు.. కేజ్రీవాల్ ఖాళీ చేయనున్నారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ నియోజకవర్గంలోనే నివసించాలని ఆయన నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక 2013లో ఢిల్లీ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్ బాధ్యతలు చేపట్టే ముందు ఘజియాబాద్‌లోని కౌశంబి ప్రాంతంలో నివసించే వారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సెంట్రల్ ఢిల్లీలోని తిలక్ లేన్‌కు మకాం మార్చారు. ఇక 2015లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో ఉత్తర ఢిల్లీలో సివిల్ లేన్ ప్రాంతంలోని హౌస్ నెంబర్ 6కి కేజ్రీవాల్ మారారు. నాటి నుంచి సీఎం అరవింద్ కేజ్రీవాల్ అదే ఇంట్లో నివసిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 21వ తేదీన మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ వ్యవహారంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది.

2లో



# హెలికాప్టర్ కూలి

## ముగ్గురు దుర్మరణం

పుణె, (అక్టోబర్ 2) : మహారాష్ట్రలోని పుణెలో ప్రమాదం చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన క్షణాల్లో ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఉదయం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఇద్దరు పైలెట్లు, ఓ ఇంజినీర్ ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఢిల్లీ కేంద్రంగా నడిచే ఓ ప్రైవేట విమానయాన సంస్థకు చెందిన హెలికాప్టర్.. ఈ ఉదయం పుణెలోని ఆక్స్‌ఫర్డ్ గోల్ఫ్‌క్లబ్ హెలిప్యాడ్ నుంచి ముంబయిలోని జుహు ప్రాంతానికి

2లో



## మా నోళ్ళు కాదు.. నీ నోరే

# యాసిడ్‌తో కడగాలి

- కేటీఆర్‌పై సీతక్క ఫైర్

హైదరాబాద్, (అక్టోబర్ 2):మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ మహిళా మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హీరో యిన్ల జీవితాలతో మాజీ మంత్రి కేటీఆర్ చెలగాట మాడారు అంటూ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేయగా... తాజాగా మంత్రి సీతక్క కూడా మాజీ మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజే మహిళా మంత్రులను కించపరిచి కేటీఆర్ తన నైజాన్ని చాటుకు న్నారన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ రోజే కేటీఆర్ గలీజ్ మాటలు వినాల్సి రావటం దురదృష్టమని వ్యాఖ్య లు చేశారు. "మా నోళ్లను పినాయిల్‌తో కడగాలని మాట్లాడిన కుసంస్కారి కేటీఆర్. పండగల పూట మహిళ పట్ల చీప్ కామెంట్ చేసే కేటీఆర్ నోటినే యాసిడ్‌తో కడగాలి" అంటూ ధ్వజమెత్తారు. పండగల పూట మహి ళలు, మహిళా మంత్రులను కించపరచడం కేటీఆర్‌కు ఫ్యాషన్ అయిపోయిందన్నారు. రాఖీ పండగ రోజు బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు చేసుకోవచ్చు అని అన్నారని.. ఇప్పుడు బతుకమ్మ పండుగ మొదటి రోజు చిట్ చాట్ పేరుతో మహిళా మంత్రుల గురించి చానా చులకనగా మాట్లాడారన్నారు. అదే విషయం మీడియా ముఖంగా చెప్పి ఉంటే మహిళలే బుద్ధి చెప్పేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా మంత్రులను పదే పదే కించపరుస్తూ తన దొర దురంకారాన్ని కేటీఆర్ చాటుకుంటున్నారన్నారు. చాటుమాటుగా నాలుగు గోడల మధ్య మాట్లాడటం కాదని.. ధైర్యముంటే బహిరంగంగా మాట్లాడాలన్నారు. "నేనెప్పుడూ వ్యక్తిగతంగా ఎవరినీ దూషించలేదు.. దూషణలకు, భూతులకు బ్రాండ్

2లో

## బీజేపీ నూతన యాక్షన్ ప్లాన్ రేపట్నుంచే

# రంగంలోకి



హైదరాబాద్ (అక్టోబర్ 2) : హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ రేపు(గురువారం) ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు రేపట్నుంచే తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇవాళ(బుధవారం) కిషన్ రెడ్డి పర్యటించారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేడ్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి

2లో

# సంపాదకీయం

## ఇంకెంతకాలం పర్యావరణ విధ్వంసం

ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేశాయి. ఖరీఫ్ సీజనులో వ్యవసాయం సాగేందుకు వీలుగా సమతుల్య వానలు పడాల్సి ఉండగా దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. గతేడాదితో పోలిస్తే ఈ యేడు వర్షాలు అధికంగానే కురిసాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా ఎక్కడా వాననీటి నిల్వలజాడ కానరావడం లేదు. జలశక్తి అభియాన్ పేరుతో అధికారులు పర్యటనలు చేస్తున్నా ఎక్కడా వాటి ఫలితాలు కానరావడం లేదు. నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. దీనికితోడు ఇటీవల వరదలు దేశవ్యాప్తగా అతలాకుతలం చేశాయి. అయినా వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతా లతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తాయి. కేళ వయనాడ్ అతలా కుతలం అయ్యింది. బీహార్ రాజధాని పాట్నా కూడా వరదనీటిలో మునిగి పోయింది. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకావం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. ప్రధానంగా ఇటీవల సాయంత్రం కురుస్తున్న వర్షాలతో హైదరాబాద్ నగరవాసులు వణికి పోతున్నారు. క్యూములోనింబస్ మేఘాలతో పలు ప్రాంతాల్లో కుండపోత వాన కురిసిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కేవలం గంట పాటు కురిసిన భారీవర్షానికే రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడడం ఇప్పుడు పట్టణవాసులకు షరా మామూలయ్యింది. క్యుములోనింబస్ మేఘాలకు తోడు ఉపరిత ఆవర్తనం కారణంగా దేశవ్యాప్తంగా జోరు వానలు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోనే చూసుకుంటే రాయలసీమ, నెల్లూరు తీవ్ర వర్షాభావం ఎదుర్కొంటు న్నాయి. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణా నికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రాను రాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణ వేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. మితిమీ రిన గనుల, క్వారీల తవ్వకాలు, అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్చు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జల విపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉం టుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ నేటికీ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాల గురించి చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్భంధం లో చిక్కుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో జనజీవనం అస్తవ్యస్త మవుతోంది. లక్షలాది మందిని సహాయ శిబిరాలకు తరలిం చాల్సి వస్తోంది. ఇటీవల ఎపి, తెలంగాణలో బుడమేరు, మున్నేరు మునగ డంతో నష్టం అపారంగా జరిగింది. కొన్ని రోజుల పాటు విజయవాడ, ఖమ్మం ప్రాంతాలు జలదిగ్బంధం నుంచి బయటపడలేదు. లక్షలాది ఎకరాల్లో పంటలకు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు అపార నష్టం వాటిల్లింది. ఆర్థిక నగరం ముంబయి ఈ నెల రోజుల్లో మూడు తడవలు ముంపునకు గురైంది. ఉత్తరాఖండ్‌లో నదులు పొంగి పొర్లాయి. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వానలకు గోదావరి ఉప్పొంగి మన దగ్గర ఉభయ గోదావరి జిల్లాల్లోని లంక, ఏజెన్సీ గ్రామాలు నీటి ముంపునకు గురయ్యాయి. ఈ అనుభవాలు గుణపాఠాలు కావాలి. ఎందుకు ఇలా జరిగింతో గుర్తించాలి. నదులను, కాలువలను ఆక్రమించడం ఆనవాయితీగా మారింది. వాటిని తొలగించాల్సిందే. లేకుంటే భవిష్యతం మరింత దుర్భరం కాగలదు. నదులు, కాలువలను ఆక్రమించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. మూసీ రోణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విపక్ష బిఆర్ఎస్ తప్పుపట్టడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వాటి విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలి.

## కొండా సురేఖ ట్రోలింగ్‌పై జగ్గారెడ్డి స్పందన

కేటీఆర్‌కు దండలు వేసిన ఆడవాళ్లను అలాగే చూస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు కొత్త సంస్కృతికి తెర తీస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కొండ సురేఖకి కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంలో ఆమె తప్పు లేదన్నారు.

క్షమాపణ చెప్పాల్సిందే..

"కొండా సురేఖ విషయంలో పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్.. పెద్దరికంగా వ్యవహారం ఉండాల్సింది. బీఆర్ఎస్.. సోషల్ మీడియాని కంట్రోల్ చేయకపోవడం తప్పు. పుండు మీద కారం చల్లినట్టు కేటీఆర్ చేశారు. అసలే మంత్రి ఫైర్ బ్రాండ్.. ముట్టుకోకుంటే ఏం అనదు. తెలిసి కూడా ఎందుకు ఆమె జోలికి ఎందుకెళ్లారు. బీఆర్ఎస్‌కు కొంచం కూడా పరిజ్ఞానం లేకపోవడం బాధాకరం. ఆ పార్టీ వాళ్ళు పదేళ్లు రాజభోగాలు అనుభవించారు కదా. ఇంకో పదేళ్ల పాటు ఓపిక పట్టు కేటీఆర్.. పరిపూర్ణత చెందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకో. రాజకీయ పరిపూర్ణత లేని నాయకుడిగా మిగలొద్దు. కొండా సురేఖకు క్షమాపణ చెప్పు. కేటీఆర్ తప్పు చేసి డిస్ట్రబ్ చేసి.. ఆమెకు అనే అవకాశం మీరే ఇచ్చారు. ఇంట్లో ఉన్న ఆమెని రెచ్చగొట్టి.. తన్నించుకుంటున్నారు. కొండా సురేఖతో కొట్లాడుడు అంత సులభం కాదు. రాహుల్ గాంధీపైనా కేటీఆర్ నిందలు వేస్తున్నారు. ఇది సరికాదు. గాంధీ కుటుంబం గురించి ప్రజలకు బాగా తెలుసు. 52 ఏండ్లు దేశాన్ని పాలించింది రాహుల్ గాంధీ కుటుంబం. వాళ్ళ ఆస్తులు ప్రభుత్వ భవనాలే. మీరు సంపాదించింది మీ నాన్న లాగే కదా. పనికి మాలిన మాటలు మాట్లాడితే ఖబర్దార్. రాహుల్ గాంధీ పై అబండాలు వేస్తే ఊరుకోం" అని జగ్గారెడ్డి అన్నారు.

## కొత్త ఇంటికి మారనున్న కేజ్రీవాల్

నాటి నుంచి ఆయన తీహాడ్ జైల్లోనే ఉన్నారు. ఆయనకు ఇటీవల సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికీ రాజీనామా చేస్తున్నట్లు సీఎం కేజ్రీవాల్ ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో తనను సీఎంగా ఢిల్లీ ప్రజలు గెలిపించి.. తన నిజాయితీని నిరూపిస్తారని ఆయన స్పష్టం చేశారు. అప్పటి వరకు ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనన్నారు. ఆ క్రమంలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు కేజ్రీవాల్ వివరణ ఇచ్చారు. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీలో కీలక నేత అతిషిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా శాసన సభ పక్ష సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడం.. అతిషి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం చకచకా జరిగిపోయాయి. దీంతో ముఖ్యమంత్రి అధికారిక బంగ్లాను ఖాళీ చేయనున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ అధికారిక బంగ్లాలోకి ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి వెళ్తారా? లేదా? అన్న అంశంపై ఇంకా స్పష్టత అయితే రాలేదు. ఎందుకంటే.. ముఖ్యమంత్రిగా అతిషి బాధ్యతలు చేపట్టినా.. ఢిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ కూర్చున్న కుర్చిలో ఆమె కూర్చోవం లేదు. దాంతో అతిషి ఇల్లు మారతారా? లేదా? అన్న అంశంపై సందేహం వ్యక్తమవుతుంది. అదికాక.. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

## గాంధీ, శాస్త్రిలకు కెటిఆర్ నివాళి

సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహంతో ప్రపంచాన్ని మేల్కొలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. నెల్సన్ మండేలా లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సమాజంలో ఉండే అత్యంత బలహీనమైన వ్యక్తిని, ఆ సమాజం, ఆ ప్రభుత్వం ఎట్లా ఆదరిస్తున్నదనే దాన్నిబట్టి ఆ ప్రభుత్వం, వ్యవస్థ యొక్క గొప్పతనం తెలుస్తుందని మహాత్మా గాంధీ గారు స్వయంగా చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఈ మాట సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలోని పేదలు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అమానవీయ పాలనపై ఢిల్లీలోని ప్రస్తుత గాంధీలు స్పందించాలని కోరారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలను విరమింపజేయాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మానవత్వంతో ముందడుగు వేయాలన్నారు.

## హెలికాప్టర్ కూలి ముగ్గురు దుర్మరణం

బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే అది బవ్దాన్‌లోని కొండల ప్రాంతాల్లో కూలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. విపరీతమైన పొగ మంచు కారణంగానే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ప్రమాదంలో హెలికాప్టర్ పూర్తిగా దగ్ధమైంది. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు.

## డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

పైలెట్ ప్రాజెక్టను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యూమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

## బీజేపీ నూతన యాక్షన్ ప్లాన్.. రేపట్నుంచే రంగంలోకి..

వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలిని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.." పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుం ది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం.

## మా నోళ్లు కాదు.. నీ నోరే యాసిడ్‌తో కడగాలి

అంబాసిడరే మీరు. నేను మిమ్మల్ని వ్యక్తిగతంగా దూషించినట్లు ఆధారాలు చూపిస్తావా? రాజకీయాల్లో మేము ఉండకూడదన్న లక్ష్యంతోనే బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా మాపై పదేపదే అభ్యంతరకర కామెంట్స్ చేయిస్తున్నారు. కనీసం సొంత సోషల్ మీడియాను కట్టడి చేయాలన్న సభ్యత కేటీఆర్‌కు లేదు. నువ్వు ఇలానే రెచ్చిపోతే రేపు మీ కుటుంబ సభ్యు లు తలదించుకోవాల్సి వస్తుంది" అంటూ మంత్రి సీతక్క హెచ్చరించారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజివ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంతతాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుం దని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రల సీఎంలు, ప్రభుత్వాలు వచ్చినా.. స్వచ్ఛ్‌ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్యపడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కల సాకారం కావడానికి వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్ర మోదీలు సరిపోరని, ఇది ప్రజా ఉద్యమమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, అంతమాత్రాన మనం వాటి నుంచి దూరంగా పారిపోమని మోదీ స్పష్టంచేశారు. సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి, వాటిని అధిగమిస్తామని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ఓ సానుకూల పోటీ దేశంలో నెలకొని ఉన్నదని చెప్పారు. కొందరు ఇప్పటికీ స్వచ్ఛభారత్ ను హేళన చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ వాపోయారు. స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కల కాదు? దేశ ప్రజల కల కావాలన్నారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అనుకున్నది సాధిస్తామన్నారు. మహిళలకు ఉన్నంత సంస్కారం పురుషులకు లేకుండా పోతుందని.. బహిర్భూమి విషయంలో పురుషుల ప్రవర్తనే దీనికి నిదర్శనమన్నారు. స్వచ్ఛతను సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**తెలంగాణ ముచ్చట్లు, మందమర్రి:** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంగడి బజార్ లో కల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ, ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకుల అగ్రగన్యడు మహాత్మా గాంధీ అని, అందుకే ఆయనను జాతిపిత అని గౌరవిస్తారని తెలిపారు. గాంధీజీ అహింసో పరమో ధర్మః అని, ప్రతి ప్రాణి పట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి లక్ష్మణ్, బూడిద శంకర్, ఎండి సుకూర్, ఎండి ఆఫీస్, రాచర్ల రవి, జమాల్పురి నర్సోజి, మహంత్ అర్జున్, శ్రీనివాసరావు, రాచర్ల గణేష్, మెండ భాస్కర్, రంజిత్, రత్నం రవి, సురేందర్, రావుల శ్రీనివాస్, ఇసాక్, చంద్రశేఖర్, జావిద్ ఖాన్, రాయబారపు కిరణ్, నిజాం, మహేష్, రాజేష్, శ్రీనివాస్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# ప్రణాళిక అమలు, నర్సరీల పెంపకంపై చర్యలు తీసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: జిల్లాలో ప్రణాళిక విధానం అమలు, నర్సరీల పెంపకంపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024-25 సంవత్సరానికి గాను నిర్దేశించిన ప్రణాళిక విధానం అమలుతో పాటు నర్సరీల పెంపకంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎపిఓలు, ఈసి లకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రణాళిక విధానంలో 2024-25 సంవత్సరానికి గాను పనులు గుర్తించాలని, గ్రామపంచాయతీల వారిగా లేబర్ బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రతి గ్రామపంచాయతీకి అవసరం మేరకు పనుల ఎంపికకు చర్యలు తీసుకోవాలని, 266 పనుల నుండి ఆయా గ్రామపంచాయతీలకు అవసరమైన పనులను గుర్తించాలని, గుర్తించిన పనులను నవంబర్ 30వ తేదీ వరకు గ్రామ, మండల స్థాయిలో ఆమోదంతో జిల్లా కార్యాలయానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. నర్సరీల పెంపకంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీకి నర్సరీ స్థలాన్ని ఈ నెల 5వ తేదీ లోగా గుర్తించాలని, గ్రామపంచాయతీల వారిగా డిమాండ్ కలెక్షన్ గుర్తించి జిల్లా కార్యాలయానికి ఈ నెల 5వ తేదీ లోగా పంపించాలని, విత్తనాల ఎంపిక, నీడ, ప్రైమరీ బెడ్ల ఏర్పాట్లు తగు సమయంలో జరుగాలని అధికారులను ఆదేశించారు. వచ్చే 2 సంవత్సరాల కాలానికి అవసరమైన మొక్కలను ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అటవీ భూములు, పోడు భూముల సమీపంలో గల నర్సరీలలో వెదురు మొక్కలు పెంచాలని, వెదురు మొక్కల పెంపకంతో ఆర్థికంగా లాభదాయక ప్రయోజనాలు ఉన్నాయని, నాణ్యమైన మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇందుకు గాను అన్ని రకాల సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, కొరత ఉన్న ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం నుండి తీసుకొని పనులు పూర్తి చేయాలని తెలిపారు. వరదల కారణంగా దెబ్బతిన్న సిసి రోడ్లు, కల్వర్టులు, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని, గిరిజన గ్రామాలకు త్రాగునీరు, పాఠశాల, ఆసుపత్రి, రహదారి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆశ్రమ పాఠశాలల్లో ఏమైనా మరమ్మత్తు పనులు ఉన్నట్లయితే పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి అందించాలని, గిరిజన సంక్షేమ వసతి గృహాలు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నింటికి ఒకటే ఫ్యామిలీ డిజిటల్ కార్డ్

## – మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి రాములు




తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టే పథకాలు అర్హులైన వారికి అందించడంలో భాగంగా అన్నింటికీ ఒకటే ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కొరకు పైలెట్ సర్వే నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావుతో కలిసి పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించిన మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సర్వే నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ పైలెట్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కొరకు మంచిర్యాల నియోజకవర్గంలో దండేపల్లి మండలం అల్లిపూర్ గ్రామం, మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు-అశోక్ రోడ్, బెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలం లంబడితండా (కె) గ్రామం, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు- టేకులబస్తి, చెన్నూరు నియోజకవర్గంలో చెన్నూరు మండలం సంకారం, చెన్నూరు మున్సిపల్ పరిధిలో 5వ వార్డులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గానికి రాజస్వ మండల అధికారి రాములు, బెల్లంపల్లి నియోజకవర్గానికి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, చెన్నూరు నియోజకవర్గానికి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 5 రోజుల పాటు సర్వే పూర్తి చేయాలని, 9వ తేదీన వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి 10వ తేదీన జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించాలని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక కార్డు ఉంటుందని, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నంబర్ కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నింటికీ ఒకే కార్డు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రజలకు ఒకేసారి పూర్తి వివరాలు సేకరించాలని, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారి నుండి వివరాలు సేకరించాలని, కుటుంబంలో వయస్సు రీత్యా పెద్దవారైన మహిళను కుటుంబ పెద్దగా నిర్ణయించి మిగిలిన వారిని ఆ వ్యక్తితో కలిగిన సంబంధంతో సహా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. వివరాల నమోదు, ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లుయితే బృంద సభ్యులు వారి పరిధిలో గల మున్సిపల్ కమీషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించాలని తెలిపారు. ముందుగా జాబితా ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి జాబితాలో ఉన్న పేర్లు, వివరాలు సరి చూసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లు నిబంధనల ప్రకారం తొలగించాలని తెలిపారు. నూతనంగా వచ్చిన వారి పేర్లు నమోదు చేయాలని, ఉమ్మడి కుటుంబంలో పెళ్లి అయిన వారు ఉంటే వేరుగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందించనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పైలెట్ ప్రాజక్టు సర్వేపై ప్రజలకు తెలిసే విధంగా టాం-టాం, ప్రచార విధానాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి, సర్వే సమయంలో అందుబాటులో ఉండేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం సర్వే విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కుల వివక్షను నిర్మూలించడమే కేవీపీఎస్ లక్ష్యం

తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: సమాజంలో పేరుకుపోయిన కుల వివక్షతను సమూలంగా నిర్మూలించడమే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) లక్ష్యమని సంఘం జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ తెలిపారు. సంఘం 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘం జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ కెవిపిఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం, అంటురానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా, చారిత్రక అవసరంగా కేవీపీఎస్ ఏర్పడిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష, అంటూరానితనంపై వందలాది గ్రామాల్లో, వేలాది మంది కార్యకర్తలచే సర్వేలు, అధ్యయనం నిర్వహించి, సుమారు 125 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందని, వందల సంఘాలను ఐక్య చేసిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారీగా పోరాటం నిర్వహించి, జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘనత చరిత్ర కేవీపిఎస్ కు కలదని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఏర్పాటుకు కెవిపిఎస్ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. జిల్లాలో సైతం దళితులపై జరిగిన దాడులకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి, బాధితుల పక్షాన కేవీపీఎస్ నిలిచిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా నేటికీ గ్రామాల్లో, పట్టణాల్లో కుల విపక్ష విలయతాండవమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టాల్సిన పాలన ప్రభుత్వాలు, పోలీసులు పట్టించుకోకపోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, కెవిపిఎస్ నాయకులు, కాలనీవాసులు రాజు, అఖిల్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, అహింసలను ప్రపంచానికి చాటిన మహాత్ముడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ

## – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: శాంతి, అహింసలను ప్రపంచానికి చాటిన మహాత్ముడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర ఉద్యమంలో అహింస, సత్యాగ్రహంతో మహాత్మా గాంధీ ముఖ్యపాత్ర పోషించారని, సహాయ నిరాకరణ, స్వదేశీ వస్త్రధారణ లాంటి అహింస మార్గాలతో స్వాతంత్రం కోసం పోరాటం చేశారని తెలిపారు. మహాత్మా గాంధీ సత్యం, అహింస మార్గాలను తాను స్వయంగా ఆచరించి ఆదర్శంగా నిలిచారని, గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధి అని చెప్పిన బాపూజీ మాటలు ఆచరిస్తున్నామని అన్నారు. మహనీయులు చూపిన మార్గాలు ఆచరణ నీయమని, ప్రతి ఒక్కరు వారి ఆశయాలు పాటించాలని తెలిపారు. ఇలాంటి మహనీయుల చరిత్ర, త్యాగాలను భావితరాల వారికి అందించి వారు చూపిన మార్గాన్ని అనుసరించి దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు ఆత్మకూరు లో ఇద్దరు మహిళలు,రేగొండ లో ఒకరు మృతి

వరంగల్,తెలంగాణ ముచ్చట్లు: ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులు వచ్చి వర్షం పడింది. అయితే పిడుగులు పడడంతో హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో ఇద్దరు మహిళ కూలీలు మృతి చెందారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రగయ్యపల్లిలో వ్యవసాయ కూలీ పిడుగుపాటుతో కుప్పకూలిపోయింది. చౌల్లపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు కూలీలు ఇటకాల నిర్మల, సోలంక రమ వ్యవసాయ పనులకు వెళ్లి వస్తుండగా.. కల్లు మండువ వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నిర్మల, రమ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగయ్యపల్లికి చెందిన లక్ష్మి భర్తతో కలిసి వ్యవసాయ భూమిలో మిరప తోటకు పిండి చల్లుతుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు వచ్చి వర్షం రావడంతో పిడుగుపాటుకు గురైంది.

# నాగలిగొండలో మొదలైన బతుకమ్మ సంబరాలు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తొమ్మిది రోజులు బతుకమ్మ సంబరాలు ఏరోజు కారోజే ప్రత్యేకం అన్నట్టు సాగిపో తుంటాయి. చింతకానీ మండలం నాగిలి గొండ గ్రామంలో ఘనంగా సంబరాలు మొదలయ్యాయి. ఒక్కోరోజు బతుకమ్మను ఒక్కోపేరు పెట్టి పిలుస్తారు. వివిధ వాయనాలు, ప్రసాదాలు సమర్పిస్తారు బుధవారం బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మగా పిలుస్తారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను


తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న తెలంగాణ ముచ్చట్లు తెలుగు దిన పత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను.

94936 69669, 9391230209

# స్వచ్ఛంద మద్యపాన నియంత్రణ మంచి భవిష్యత్తుకు నాంది

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:** స్వచ్ఛందంగా మద్యపానాన్ని నిషేధించడం, నియంత్రించడం మంచి భవిష్యత్తుకు నాంది అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి డిసిపి భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావులతో కలిసి పూలమాల వేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వేడుకలలో మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ అహింస, శాంతి మార్గాల ద్వారా అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించి స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం కలిగిన దేశాన్ని అందించారని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ నిర్మాణంలో లాల్ బహదూర్ శాస్త్రి ముఖ్య పాత్ర పోషించారని, వివిధ మంత్రి పదవులలో వినూత్న సంస్కరణలు, ఆర్థిక విధానాల ద్వారా దేశాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మనిషి ఆలోచన, విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయేలా చేసి అవాంఛనీయ ఘటనలకు కారణమయ్యే మద్యపానాన్ని నియంత్రించాలని అన్నారు. మద్యం త్రాగడం వలన మానసిక స్థితిలో ఇబ్బందులు ఏర్పడి విచక్షణా జ్ఞానం లోపించి, విపరీత ఆలోచనలతో నేరాలకు పాల్పడే ప్రమాదం ఉంటుందని, నేరప్రవృత్తి పెరిగే అవకాశం ఉంటుందని, మద్యం, డ్రగ్స్ నియంత్రించాలని అన్నారు. మొట్టమొదటిసారిగా జిల్లాలోని దండేపల్లి మండలం నుండి స్వచ్ఛంద మద్యపాన నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛంధంగా నిర్వహించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలువాలని, ఒక సంవత్సరం పాటు మద్యపానం చేయకుండా స్ఫూర్తినివ్వాలని అన్నారు. ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పథకంలో పొందుపరిచిన అనేక అంశాల ద్వారా ప్రోత్సహిస్తుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన పొందాలని అన్నారు. విద్య, వైద్యం అంశాలపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని బాల బాలికలు ఖచ్చితంగా చదువుకునేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడంతో పాటు అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మద్యపానాన్ని నిషేధించడం, నియంత్రించడంతో ఆరోగ్య స్థితిగతులలో మార్పులు వస్తాయని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని, ఇదే పద్ధతిని కొనసాగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. అంతకు ముందు దండేపల్లి మండలం లింగాపూర్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు సంబంధించి 25 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ నీటి సరఫరా (ఎంబి) ఇంజనీరింగ్ విభాగం ద్వారా మంజూరైన ఓవర్హెడ్ సర్వీస్ రిజర్వాయర్, 1 కోటి 15 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా మంజూరైన మరమ్మత్తులు, భౌతిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల తహశిల్దార్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అన్నదానం చేసిన ఆర్యవైశ్యులు



తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: మండల కేంద్రంలో బుధవారం మండల ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధ్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి, మండల సంఘం అధ్యక్షులు రేవూరి రమేష్ మాట్లాడుచూ.. నెలకు ఒకరోజు అమావాస్య పర్వదినము పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల ఆర్యవైశ్యులు నిర్ణయించుకున్నట్లు వారు తెలిపారు. పోయిన నెలలో ప్రారంభమయిన ఈ పవిత్ర కార్యక్రమంను ఇకనుండి ప్రతి నెలలో ఒకరోజు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్ కోశాధికారి రమేష్ టౌన్ అధ్యక్షులు అంచూరి యుగంధర్ దామిశెట్టి రామయ్య ఇమ్మడి అశోక్ పాలకుర్తి రాజయ్య దొడ్డ రాజ్ కుమార్ గందే సోమన్న దామిశెట్టి సోమేశ్వర్ బజ్జూరి మణికాంత్ బెల్దే హరి శంకర్ బజ్జూరి సంతోష్ బజ్జూరి సుధీర్ దొడ్డ రమేష్ అంచూరి శ్రీనివాస్ పట్టూరి శ్రీధర్ చందా సతీష్ బజ్జుర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం




**తెలంగాణముచ్చట్లు, మందమర్రి:** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. స్వచ్ఛతా హి సేవ 2024, స్వభావ స్వచ్ఛతా, సంస్కార స్వచ్ఛతా కార్యక్రమాల ముగింపు వేడుకల్లో భాగంగా బుధవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ విభాగంలోని పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనులు నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఆయన ప్రశంసించారు. అందరి ఆరోగ్య బాధ్యతలను పారిశుద్ధ్య కార్మికులే మోస్తున్నారని, ప్రజలు నడిచే దేవుళ్లు అని కొనియాడారు. పరిశుభ్రతకు మన వంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించిన వారమవుతామన్నారు. అక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా, నిర్దేశించిన ప్రదేశంలో చెత్త ఉంచాలని, అలాగే ఇళ్లలోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని సూచించారు. ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, హెల్త్ అసిస్టెంట్ ఎంఎ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు జహీర్, ఈ వసంత్, ఎన్ రాజ్ కుమార్, ఇన్చార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, పర్యావరణ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ అధికారి బొల్లు శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ చిప్పకుర్తి రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ గాంధీ జయంతి

## - పండ్ల పంపిణీ చేసిన స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అన్నెబోయిన బిక్షపతి



**తెలంగాణ ముచ్చట్లు, జఫర్గడ్:** మండల కేంద్రంలో బుధవారం గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి గాంధీ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆనంతరం వారు మాట్లాడుతూ.. ప్రఖ్యాత స్వతంత్ర కార్యకర్త మరియు భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతదేశం యొక్క స్వాతంత్ర పోరాటాలలో ముఖ్యమైన పాత్ర పోషించిన శక్తివంతమైన రాజకీయ నాయకుడిగా దేశ పితామహుడిగా పరిగణించబడ్డ గొప్ప వ్యక్తి అనీ భారతదేశంలోని పేద ప్రజలను మెరుగుపరిచిన మహెూన్నత్తుడు అనీ దేశ స్వాతంత్రం కోసం చాలమందిని ప్రభావితం చేసినా గొప్ప వ్యక్తి , అహింస అతని భావజాలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్ ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవదల్ నాయకులు డాక్టర్ మామిడాల సోమనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నీలం రాజయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చవనబోయిన సోమనర్సయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుల్ల రాజు ,తోట శంకర్ ,మామిడి సీనయ్య, తోట రమేష్, అశోక్, ఎండి దస్తగిరి ,బుడిగే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన బాటలో పయనించాలి

## - మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు



**తెలంగాణ ముచ్చట్లు, మందమర్రి:** సత్యం, అహింసా మార్గాలను గాంధీజీ సూచిస్తూ, వాటి బాటలోనే పయనించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, గాంధీజీ చూపిన మార్గాలలో ప్రతి ఒక్కరూ పయనించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, హెల్త్ అసిస్టెంట్ ఎంఎ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు జహీర్, ఈ వసంత్, ఎన్ రాజ్ కుమార్, ఇన్చార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏనుగు రఘురాం, పర్యావరణ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ అధికారి బొల్లు శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ చిప్పకుర్తి రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీజీ చిత్ర పటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ, గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల నర్సింగ్, మహంత్ అర్జున్, పాషా, బత్తుల సరిత, అడేపు వేణు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**తెలంగాణ ముచ్చట్లు, మందమర్రి:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, మండల తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని అందుగులపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు డిఆర్డిఏ పిడి కిషన్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ కడారి జీవన్ కుమార్ లు హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి, ఉపాధి హామీ పథకం పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పనుల ప్రారంభానికి పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి వీరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కరబారి మధు, గ్రామ పెద్దలు, చాంద్ పాషా, రేగుంట రాజయ్య, చిల్ల పోషం, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీ లు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు పంచాయతీ కార్యదర్శి హరీష్, ఎంపివో అత్తర్, టిఏ రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య లు హాజరై, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లేబర్ 2025-2026 బడ్జెట్ ప్రణాళిక సందర్భంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కారోబార్ భానుచందర్, అంగన్వాడి టీచర్, గ్రామ ఉపాధి హామీ కూలీలు తిరుపతి, గుర్రం మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం

### - ఇకపై ఆర్టీసీ లో అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలే !
### - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు
### - జపాన్ దేశంలో రెండోరోజు బిజీ బిజీగా గడిపిన భట్టి



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ దేవజాని సందర్శనలో పాల్గొన్నారు.

తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ షిగే రిజో కవహర, కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు. తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు. "తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు. అనంతరం భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర అధికారుల బృందం సాయంత్రం నాలుగు గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించనున్నారు.

**ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం**

ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు భట్టి పేర్కొన్నారు.

# సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి

### - తాండూర్ సిఐ కుమారస్వామి



**తెలంగాణ ముచ్చట్లు, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:** నేర ప్రవృత్తి కలిగిన వారు సమాజంలో సత్ప్రవర్తనతో మెలుగుతూ, నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తాండూర్ సిఐ కుమారస్వామి సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ల సూచనల మేరకు బుధవారం జిల్లాలోని తాండూర్ సిఐ కార్యాలయంలో ఆయన తాండూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు, పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో ఉన్నవారిపై రౌడీ షీట్ తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు. రౌడీ షీటర్లు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారాలని అన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో సత్ప్రవర్తన కలిగి, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తులు తొందరపాటులో నేరాలకు పాల్పడటం మూలంగా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రౌడీషీటర్లు తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మంచిగా మారాలని, లేని పక్షంలో రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను నాశనం చేస్తుందని తెలిపారు. డాక్టర్ పిల్లలు డాక్టర్లుగా, పోలీస్ అధికారుల పిల్లలు పోలీస్ అధికారులుగా అవుతున్నారని, రౌడీ షీటర్ల పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా మారుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రౌడి షీటర్లు తమ నేరప్రవృత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. రౌడీ షీట్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని, అదే సందర్భంలో వారు చేసే మంచి పనులు సైతం షీట్ లో నమోదు చేసి, వారు మారేందుకు అవకాశం ఇస్తామని, పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగిస్తామన్నారు. రౌడీ షీటర్లు గతాన్ని మరిచిపోయి మారిన మనస్సుతో జీవితంలో ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, కన్నెపల్లి ఎస్ఐ గంగారాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుతుంబాక కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి అధ్యక్షుడు కుతుంబాక బసవనారాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం ఖమ్మం కార్పొరేషన్, మమత రోడ్ లో కుతుంబాక శ్రీరామ్ నివాసంలో బసవనారాయణ కుటుంబ సభ్యులను ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పరామర్శించారు. బసవనారాయణ పెద్ద కుమారుడు శ్రీనివాస్, చిన్న కుమారుడు డాక్టర్ శ్రీరామ్‌లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుతుంబాక బసవనారాయణతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. నామ వెంట బి.ఆర్.ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, ప్రసాద్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

### - ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు
### - మునిసిపల్, సంక్షేమ శాఖలచే నిర్వహించిన బతుకమ్మ సమరాల్లో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తొమ్మిది రోజుల పాటు సాగే ఆటపాటల పండుగ బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఖమ్మం కార్పొరేషన్, మెప్మ మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘం మహిళలు, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు అందరూ కలిసి ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం నందు బతుకమ్మ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.నగర మేయర్ పునుకొల్లు నీరజ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ,కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరికి చేర్చి, ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని మేయర్ తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని, బంధాలను, అనుబంధాలను గుర్తుచేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని మేయర్ అన్నారు. ఈ వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్ కుమార్, మహిళా అధికారులు, ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఖమ్మంలో జరిగిన వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నవాబ్ సాహెబ్, ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ సాహెబ్, చల్లా రామకృష్ణ రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, ధార్న రాజశేఖర్, చింతమళ్ళ గురుమూర్తి, కరాటే వేణు, దుంపల రవి, తోట ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, విప్లవ్ కుమార్, జంగిపల్లి ప్రసాద్, ప్రభాకర్, తోట సైదులు, దండా సత్యనారాయణ, సమీరా, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాణోతు శ్రీనివాస్, నేలకొండపల్లి



మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బజ్జూరి వెంకట్ రెడ్డి , కుక్కల హనుమంత రావు, హఫీజ్, రామ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగా నాయక్, కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్, బారి వీరభద్రం, వీరా రెడ్డి, సెట్రాం నాయక్, రాం రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామ ముత్తయ్య, వరమ్మ లకు మాజీ ఎంపీ నామ ఘన నివాళులు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తల్లితండ్రులు స్వర్గీయ నామ ముత్తయ్య, వరలక్ష్మి లకు బుధవారం నాడు నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళ్లు అర్పించారు నామ వరమ్మ నాల్గవ వర్ధంతి తో పాటుగా నేడు మహాలయ పక్ష అమావాస్య సందర్భంగా వారి పితృదేవతలను గుర్తుచేసుకుంటూ ఖమ్మం లోని వారి నివాసం వరలక్ష్మి నిలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అనంతరం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వారి సోదరులు నామ రామారావు, నామ శీతయ్య, నామ కృష్ణయ్య లతో కలసి ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం లో నామ ముత్తయ్య, వరమ్మల స్మృతి వనం లో వారి విగ్రహాలకు నివాళ్లు అర్పించి అక్కడే కుటుంబ సభ్యులతో కలసి కొద్దిసేపు గడిపారు తమ మాతృమూర్తి అమ్మ పరమపదించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా, అమ్మ ప్రేమ, వారికి చేసిన మార్గనిర్దేశం ఎప్పటికీ వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.

**అమ్మే తన తొలి గురువు:** నామ తన అమ్మే తొలి గురువన్నారు, అమ్మ దగ్గర నుంచే అందర్నీ ఆదరించడం, సమాజ సేవ చేయడం నేర్చుకున్నాను అన్నారు. చిన్నతనంలోనే వ్యవసాయ పనులకు వెళ్లడం ద్వారా రైతుకూలీల కష్టనష్టాలు తెలుసుకోవటంతో పాటు, చిన్నప్పటి నుండి అమ్మ పడ్డ ఇబ్బందులు చూశాను అన్నారు. నలుగురు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు ఉన్న పెద్ద కుటుంబాన్ని సాకడానికి అమ్మ అనేక పాట్లు పడ్డారని, ఆమె పడిన కష్టం వృధాగా పోలేదని బిడ్డలందరూ ఉన్నతంగా, ఉత్తమంగా ఎదిగామని చెప్పారు. తనకు అమ్మ అంటే ఎంతో ప్రేమని, అప్పట్లో ఏ ముఖ్యమైన పని మొదలు పెట్టినా.. అమ్మ కాళ్ళకు నమస్కరించిన తర్వాతనే ప్రారంభిస్తానని, ఎంత బిజీగా ఉన్నా.. అమ్మతో మాట్లాడిన తర్వాతనే తాను తన చేసుకునేవాడినని పేర్కొన్నారు.

**అమ్మ కష్టం వృధాగా పోలేదు, అమ్మ ఇచ్చిన రెండు రూపాయలతో:** “గేదెల జీతగాడు లేదని, 8వ తరగతి తర్వాత నాన్న నన్ను చదువుమాన్పించి గేదెల వెంట పంపించారని, అప్పుడు తన తోటి వారు బడికి వెళుతుంటే.. బాగా చదువుకోవాలనే సంకల్పంతో అప్పుడు అమ్మ దగ్గర రెండు రూపాయలు తీసుకొని పాల్వంచలో వారి మామయ్య ఇంటికి వెళ్లి, ఆయన తోడ్పాటుతోనే ఇంటర్‌వరకు చదివారు. ఆ తర్వాత కేటీపీఎస్‌లో మూడున్నర కూలీగా ప్రస్థానం ప్రారంభించి, నేడు ఈ స్థాయికి చేరుకున్నాను. చిన్నతనంలో తన పైన ఎప్పుడైనా నాన్న ముత్తయ్య కోప్పడితే, వెంటనే అమ్మ కలుగజేసుకొని నచ్చజెప్పేదన్నారు.

ఇప్పటి వరకూ నామ జీవితంలో అణువణువూ అమ్మ ఉన్నారని, నాన్న 1995లో మరణించిన తర్వాత.. 1996లో నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్టు ప్రారంభించి, అమ్మే అన్నీ తానే నడిపించి ఎందర్నో ఆదుకున్నారు అని ఈ సందర్భంగా తెలిపారు. సమాజ సేవలో తల్లి గొప్ప కృషి: సమాజ సేవతో ఎందరికో జన్మనివ్వని అమ్మగా మారింది. ఆపద లో వున్నవారికి నేనున్నాంటూ అండగా నిలిచింది. తన పిల్లలు అభివృద్ధిలోకి రావాలని ఏ తల్లి అయినా కోరుకుంటుంది. కానీ.. వరలక్ష్మమ్మ మాత్రం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ తన బిడ్డలుగానే భావించి, సహాయ, సహకారాలు అందించడం ద్వారా వారి అభివృద్ధికి బాటలు వేసింది. వరలక్ష్మమ్మ నాడు తన భర్తతో పాటు రైతుగా అనేక కష్టాలు పడింది, ఆ కష్టాలను గుర్తు ఉంచుకొని, తరువాత పేద రైతుల కోసం బావులు తవ్వించడం, బోరు మోటార్లు పంపిణీ చేసి వారి కన్నీళ్లు తుడిచింది. ఎందరో పేద పిల్లలకు రూ. కోట్లు ఖర్చు చేసి విద్యా దానం చేసింది. సామాజిక సేవలో ఆమె కృషి అనిర్వచనీయం, 25 సంవత్సరాలుగా నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లక్షలాది మందికి ఆపన్నహస్తం అందించింది. నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎందరికో జీవనోపాధిని అందించారు. వందలాది గ్రామాల్లో బోర్ల ఏర్పాటు, వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా, రైతులకు పొలాల్లో బోర్లు, పొలాలకు వెళ్లటానికి డొంక, నూతన రహదారులు ఏర్పాటు, వరద, అగ్ని ప్రమాద బాధితులకు సహాయం, మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, విద్యార్థులకు సహాయం, వికలాంగులకు సైకిళ్లు, ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ, కరోనా సమయం లో చేసిన సేవ కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాలు ద్వారా నామ ట్రస్ట్ పేరు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని కొండాపూర్ లోని వారి నివాసం లో పురుషోత్తమ్ రెడ్డి చిత్ర పటం వద్ద ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. మంత్రిని పరామర్శించిన వారిలో కార్తిక్ చిదంబరం, సురేష్ షట్కర్, శ్రావణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి

- పట్టించుకోని అధికారులు
- కలుషితమవుతున్న మిషన్ భగీరథ మంచి నీరు
- పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని ఆవేదన
- తాటికాయల గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం
- తాటికాయల గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా మిషన్ భగీరథ ఏఈ ఉండడం గమనార్హం

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** మండలంలోని తాటికాయల గ్రామ ఎస్సి కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్‌లీకేజి అయి మంచి నీరు కలుషితమవుతుంది. గత కొన్ని నెలలుగా లీకేజి అవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సీజనల్ వ్యాధులు,వైరల్ ఫీవర్స్ బాధపడుతు న్నమని,ఇలా మంచి నీరు కూడా కలుషితమయి మరిన్ని రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని,పలుమార్లు పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా మిషన్ భగీరథ ఏఈ ఉండడం గమనార్హం. స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని,ఇక మా గోడు వినేది ఎవరని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి అయి రోడ్డు పై నిలిచిన నీరు

# గాంధీ ఆశ్రమ అభివృద్ధికి కృషి : కలెక్టర్ ఆనంద్

## - పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

## - ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**నెల్లూరు, తెలంగాణ ముచ్చట్లు :** పల్లిపాడు లోని మహాత్మా గాంధీ పినాకిని ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇందుకూరుపేట మండలం పల్లిపాడు లోని గాంధీ ఆశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ ఆశ్రమంలో స్వాతంత్ర్య సమరయోధురాలు పొణకా కనకమ్మ, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశ్రమంలో నూలురాట్నంలో నూలువడికారు. అనంతరం దేశభక్తి ఉట్టిపడేలా సాగిన విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గాంధీ వేషధారణలతో విద్యార్థులు కలెక్టర్ తో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే రెండు ఆశ్రమాలను గాంధీజీ సందర్శించారని, అందులో ఒకటి సబర్మతి ఆశ్రమం కాగా, మరొకటి మన జిల్లాలోని పల్లిపాడు పినాకిని గాంధీ ఆశ్రమంగా కలెక్టర్ చెప్పారు. ఇలాంటి గొప్ప చారిత్రక ప్రాశస్త్యం గల ఆశ్రమం మన జిల్లాలో ఉండడం మనకెంతో గర్వకారణంగా కలెక్టర్ చెప్పారు. ఆశయంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టామని, త్వరలోనే నిధులు కూడా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించి ఆశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని విద్యార్థులందరూ ఆశ్రమాన్ని సందర్శించాలని, గాంధీజీ సిద్ధాంతాలు, జీవిత విశేషాలను, దేశ స్వాతంత్రంలో గాంధీజీ ఎన్నుకున్న మార్గాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. ఆశ్రమంలో గల గ్రంథాలయాన్ని అన్ని వసతులతో అందుబాటులో తీసుకొస్తామని ఆయన చెప్పారు. నెల్లూరు సిటీలోని నగర వనం, సైన్స్ పార్క్, మ్యూజియం, పల్లిపాడు గాంధీ ఆశ్రమాన్ని అనుసంధానిస్తూ ఒక విహారయాత్రను కూడా నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ నాలుగు విద్యార్థులు సందర్శించి, చారిత్రాత్మక, విజ్ఞాన విషయాలను తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ నిర్వాహకులు, గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు, పలువురు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత స్కౌట్స్ మాస్టర్లదే

## :జిల్లా విద్యాశాఖధికారి డాక్టర్ వి. శేఖర్

**తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు :** ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు చిన్నతనం నుండే సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నత విలువలు అలవరిచేందుకు స్కౌట్స్ మాస్టర్లు కృషి చేయాలను తిరుపతి జిల్లా విద్యాశాఖధికారి డాక్టర్ వి. శేఖర్ కోరారు. తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కౌట్ మాస్టర్ల అడ్వాన్స్ కోర్స్ శిక్షణా కార్యక్రమాన్ని అయన పరిశీలించారు. అనంతరం విద్యాశాఖధికారి డాక్టర్ వి. శేఖర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఉన్న పాఠశాలలో విద్యార్థుల ఎంతో క్రమ శిక్షణతో నడుచుకుంటూన్నారని, విద్యార్థుల తల్లి, దండ్రులు కూడా తమ పిల్లలను తప్పక స్కౌట్స్ అండ్ గైడ్స్ చేర్పించాలని కోరారు. జిల్లా కార్యదర్శి జయరాం మాట్లాడుతూ ఉన్నత శిక్షణలో భాగంగా గుడారల నిర్మాణం, వివిధ రకరకాల ముడులు, ప్రథమ చికిత్స, బయలు అడవులలో ఉపయోగించడం, కవాతులో వివిధ రకాలు, వంట చేయడం, పరిసరాల పరిశుభ్రత, బృందం కార్యనిర్వహిణ, వివిధ పురస్కారాలు పత్రంల దరఖాస్తులు పూరించడంలో మెలుకువలు గురించి జాతీయ శాఖ ఇచ్చిన నియమాల ప్రకారమే నేర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్ముని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర శిక్షణా శిభిరాధికారి శివనాగి రెడ్డి నుండి పరిశీలించి, పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. తిరుపతి, చిత్తూరు జిల్లా నుండి విచ్చేసిన స్కౌట్స్ మాస్టర్లకు సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 4 వరకు శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిషనర్ ఎం. ఎం. రెడ్డి, జిల్లా ఉపాధక్షులు కుప్పిరెడ్డి, రాష్ట్ర నిర్వాహక సహాయ కమీషనర్ కోటేశ్వరరావు, బాలి ప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకటముని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మురళి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక





వరంగల్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



జనగామ పట్టణంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పలువురు కౌన్సిలర్లు



ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రకృతినే దేవతగా

# పూజించే పండుగ బతుకమ్మ పండుగ

## - వాడవాడలా ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు





**తెలంగాణ ముచ్చట్లు మంచిర్యాల జిల్లా ప్రతినిధి:** ప్రకృతిలో లభించే తీరొక్క పూలను వరుసలుగా పేర్చి, ప్రకృతినే దేవతగా పూజించే పండుగ బతుకమ్మ పండుగ. ప్రపంచంలో మరెక్కడాలేని రీతిలో తెలంగాణకే ప్రత్యేకమైన రంగురంగుల పూల పండుగ బతుకమ్మ. బతుకమ్మ అంటే బతుకు దెరువును మెరుగు పరిచే అమ్మ అని అర్థం. ప్రకృతి నుంచి సేకరించిన పూలను తిరిగి ప్రకృతికే సమర్పించడం బతుకమ్మ పండుగ విశిష్టత. విభిన్నమైన పూలతో బతుకమ్మను చేసి, పూజించి, తెలంగాణ ఆడపడుచులు ఆనందోత్సాహాలతో,సంప్రదాయంగా, వేడుకగా జరుపుకునే పూలపండుగ బతుకమ్మ.తొమ్మిది రోజుల పాటు జాతరలా సాగే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల బతుకు తెరువును ఆవిష్కరిస్తుంది. ఆట పాటలతో సేద తీరుస్తూ, జీవన సంబరాన్ని ఆవిష్కరిస్తుంది. రాష్ట్రంలోని ఆడపడుచులు బతుకమ్మ పండుగను మహాలయ అమావాస్య నాడు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు పెట్టి, తొమ్మిది రోజులు వివిధ పేర్లతో, నైవేద్యాలతో బతుకమ్మను కొలుస్తారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. బుధవారం మహాలయ అమావాస్య పురస్కరించుకొని వాడవాడలా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.



హన్మకొండ జిల్లా కరుణాపురంలో ..బతుకమ్మను తీసుకెళ్తున్న చిన్నారులు

**ఎక్కువగా ప్రజలలో ప్రాచుర్యంలో ఉన్న కథానుసారం......**

పూర్వం భట్టునరసింహ అనే రాజు కవిచోళ దేశాన్ని పాలించేవాడు.ఆయన చాలా ధర్మాత్ముడు, అతని భార్య సత్యవతి. ఒక యుద్ధంలో రాజు తన బంధుమిత్రులను కోల్పోయి, తన భార్య సత్యవతితో అడవులకు వెళ్లిపోయాడు. అనంతరం ఆయన మహాలక్ష్మీదేవి గురించి ఘోర తపస్సు చేయగా, మహాలక్ష్మీదేవి కరుణించి, సాక్షాత్కరించి, ఏదైనా వరం కోరుకోమనగా, సంతానం లేక బాధపడుతున్న తమకు నీవే మా కుమార్తె గా జన్మించాలని వేడుకున్నాడు. కొంత కాలానికి సత్యవతి గర్భాన శ్రీమహాలక్ష్మీదేవి జన్మించిందని, ఆ బాలికను చూచి మునులు, ఋషులు ఎంతో సంతోషించి, ఆయురారోగ్యాలతో బాగా బతుకమ్మ అని దీవించారని చెప్పుకుంటారు. ఆనాటి నుండి ఆమెను బతుకమ్మ అని పిలవసాగారని, బతుకమ్మ జన్మించిన కొంత కాలానికే రాజు తిరిగి తన రాజ్యాన్ని సంపాదించి, రాజ్యమేలాడని, ఆ రాజ్య ప్రజలు సుఖశాంతులతో ఎంతో ఆనందంగా జీవించసాగారని, బతుకమ్మ పెరిగి పెద్దదై, యుక్త వయస్సు వచ్చాకా శ్రీమహావిష్ణువే చక్రాంకుడు అనే రాజుగా వచ్చి, ఆమెను వివాహమాడాడని, ఆ దంపతులు ఎంతో కాలం సిరి సంపదలతో రాజ్య పరిపాలన చేశారని తెలంగాణ ప్రజలు కథగా చెప్పుకుంటుంటారు. తెలంగాణ ప్రజలు దసరా పండుగ సమయంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తారు. బతుకమ్మనే ఇక్కడి ప్రజలు బొడ్డమ్మగా, గౌరమ్మగా భావించి, పూజలు చేస్తారు. ఒక పళ్ళెంలో రంగు రంగు పూలతో గుండ్రంగా ఎత్తుగా బతుకమ్మ ను పేర్చి, పసుపు ముద్ద చేసి, ఆ ముద్దను గౌరమ్మగా భావించి, బతుకమ్మ పై పెట్టి,దేవుని ముందు ఉంచి, పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించి, ఇరుగు పొరుగు స్త్రీలతో కలిసి వారు చేసిన బతుకమ్మలను ఒక్క చోటికి చేర్చి, అందరూ కలిసి లయబద్ధమైన అడుగులు వేస్తూ, చప్పట్లు కొడుతూ బతుకమ్మల చుట్టూ లయ బద్దంగా పాడుతూ బతుకమ్మను ఆడతూ, అమ్మ వారిని కొలుస్తారు. తెలంగాణ సాంస్కృతిక జీవనా వైవిధ్యం ఇతర ప్రాంతాలకు భిన్నం. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైన పండుగ బతుకమ్మ పండుగ. వర్షాకాలం ముగిసి, జల వనరులు సమృద్ధిగా నిండి, పూలు బాగా వికసించే కాలంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. తంగేడు, గునుగు, కట్ల, గుమ్మడి, గన్నేరు, రుద్రాక్ష, బంతి, చేమంతి, బీర, కాకర వంటి పూలతో బతుకమ్మను అందంగా ముస్తాబు చేస్తారు. బతుకమ్మ పండుగ అన్ని రోజులు రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాలు పూలవనాలౌతాయి. బతుకమ్మ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, పాట కూడా, పాట లేని పండుగను ఊహించలేం, బతుకమ్మ పాటలన్నీ తెలంగాణ బిడ్డల కష్టసుఖాలు కలబోతగా పేర్కొనవచ్చును. చరిత్ర, సంస్కృతుల మేలు కలయికగానూ బతుకమ్మ పండుగను పేర్కొంటారు. బతుకమ్మ పండుగ అంటేనే మహిళలకు ఒక సంబురం, చిన్ననాటి స్నేహితులంతా కలుస్తారన్న నమ్మకంతో ఆడపిల్లలు తప్పకుండా తమ పుట్టింటికి వెళ్లడానికి ఆసక్తి చూపుతారు.



హన్మకొండ జిల్లా తాటికాయల గ్రామంలో బతుకమ్మతో చిన్నారి ననుబాల వామిక

**తొమ్మిది రోజులు వివిధ పేర్లతో బతుకమ్మ...**

తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ పండుగలో ఎనిమిది రోజులు బతుకమ్మకు వివిధ పేర్లతో, వివిధ రకాల నైవేద్యాలు సమర్పిస్తారు. మహాలయ అమావాస్య మొదటిరోజు బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ గా కొలచి, బతుకమ్మకు నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యంగా పెడతారు. రెండవ రోజు బతుకమ్మను అటుకుల బతుకమ్మ గా కొలచి, సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. మూడవ రోజు బతుకమ్మను ముద్దపప్పు బతుకమ్మ గా కొలచి, ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి నివేదిస్తారు. నాలుగో రోజు బతుకమ్మను నానే బియ్యం బతుకమ్మ గా కొలచి, నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఐదో రోజు బతుకమ్మను అట్ల బతుకమ్మ గా కొలుస్తు, అట్లు లేదా దోశలు నైవేద్యంగా సమర్పిస్తారు. ఆరవ రోజు అలిగిన బతుకమ్మ అని బతుకమ్మ సంబరాలు నిర్వహించరు. ఏడవ రోజు వేపకాయల బతుకమ్మగా కొలిచి, బియ్యం పిండిని బాగా వేయించి, వేపపండ్లుగా తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. ఎనిమిదో రోజు బతుకమ్మ వెన్నముద్దల బతుకమ్మగా కొలచి, నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. తొమ్మిదో రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మగా కొలచి, పెరుగన్నం, చింతపండు పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం, బియ్యం, నువ్వులు, పల్లిలు, మక్కలు తదితర వాటితో సద్దులు తయారు చేసి ఐదురకాల నైవేద్యాలు అమ్మవారికి నివేదిస్తారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేస్తారు. తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మపై ఉంచిన పసుపుతో తయారు చేసిన గౌరమ్మను మహిళలు తమ పుస్తెలకు అద్దుకుంటూ, ఇతర ముత్తైదువులతో పంచుకొని, తమ భర్తలకు ఆపదలు తొలగి, తమ మాంగళ్యం చల్లగా చూడలని అమ్మవారిని కోరుకుంటారు. అదేవిధంగా కొంతమంది రొట్టె, రవ్వ, బెల్లం లేదా చక్కెర తో కలిపి తయారు చేసిన మలీదను అందరికీ పంచితే శుభం జరుగుతుందని మలీదలు అందరికీ పంపిణీ చేస్తారు. ఎంగిలి పూల బతుకమ్మతో బుధవారం తెలంగాణ అంతటా బతుకమ్మ పండుగ మొదలైంది. ప్రకృతితో మమేకమై ఆట పాటలతో, ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. పండుగ నాటికే ప్రకృతి అంతా పూలవనంగా మారుతుంది. ప్రకృతిలో సేకరించిన పూలను ప్రకృతికే సమర్పించలనే ఉద్దేశ్యంతో బతుకమ్మలను నీటిలో విడిచి పెడతారు. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిస్తూ రాష్ట్రంతో పాటు దేశ విదేశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది.



తరిగొప్పులలో ...బతుకమ్మను తీసుకెళ్తున్న మహిళ



జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ లో బతుకమ్మతో చిన్నారి యుక్త



ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో కుటుంబ సభ్యులతో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్....



జనగాం జిల్లా పెంబర్తిలో బతుకమ్మతో చిన్నారి



బతుకమ్మను తీసుకెళ్తున్న ధర్మసాగర్ మాజీ జెడ్పిటిసి పిట్టల శ్రీలత



సూర్యాపేట బతుకమ్మ వేడుకల్లో 27వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి కాంతమ్మ



కరుణాపురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
గురువారం 3-10-2024




# సినిమా న్యూస్



# యానిమల్ బ్యూటీని బ్యాన్ చేయాలని పిలుపు

%-%యానిమల్%-% చిత్రంతో వేవ్ లా దూసుకొచ్చిన త్రిప్తి దిమ్రీ ప్రస్తుతం వరుస చిత్రాలతో క్షణం తీరిక లేనంత బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రోజుకో కొత్త ప్రాజెక్టుకు త్రిప్తీ సంతకం చేస్తోంది. అయితే ఇంతలోనే ఒక చిన్న అపశ్రుతి. జైపూర్‌లో సోమవారం సాయంత్రం జరగాల్సిన ఒక కార్యక్రమానికి హాజరుకాకపోవడంతో త్రిప్తి డిమ్రీపై మహిళా పారిశ్రామిక వేత్తలు గరంగరంగా స్పందిస్తున్నారు. %ఖీ×జజ× ఖీూ% ఈవెంట్ కోసం అతిథిగా మహిళా పారిశ్రామికవేత్తలు త్రిప్తీని పిలిచారు. కానీ తన కమిట్ మెంట్ ని నెరవేర్చడంలో తడబడింది. ఇప్పుడు త్రిప్తీని అలాగే తన తదుపరి విడుదల %-%విక్కీ విద్యా కా వో వాలా%-% వీడియోను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. మరింతగా వివరాల్లోకి వెళితే.. %జీూచీ% మార్గ్‌లో ఉన్న ఒక హెూటల్‌లో నారీ శక్తిపై జైపూర్‌లో %ఖీ×జజ× ఖీూ% నిర్వహించిన ఈవెంట్‌కు త్రిప్తీ హాజరు కావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల ఈ వేడుకకు రాలేకపోయింది. ఈవెంట్‌లను నిర్వహించిన మహిళా పారిశ్రామికవేత్తలలో ఒకరు తాను మరో 5 నిమిషాల్లో వస్తానని కాల్ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక ఈవెంట్ కోసం త్రిప్తీతో రూ.5.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆమె వెల్లడించింది. కానీ ఈవెంట్ కి త్రిప్తీ హాజరు కాలేదు. ఆ తర్వాత త్రిప్తి దిమ్రీపై టీమ్ కేసు నమోదు చేస్తామని తెలిపింది. ఈ విధంగా మోసం చేసినందున త్రిప్తీ సినిమాలను బహిష్కరించాలని ఆమె పేర్కొంది. పలువురు వ్యక్తులు ఈ కార్యక్రమంలో త్రిప్తీ పోస్టర్‌ను చించేయడం ద్వారా తనను




బహిష్కరించాలని పిలుపునిచ్చారు. పోస్టర్‌ను పూర్తిగా తొలగించారు. త్రిప్తీ తన సహనటుడు రాజ్‌కుమార్ రావుతో కలిసి విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియోను ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం 90ల నాటి కొత్తగా పెళ్లయిన జంట పోగొట్టుకున్న సెలి టేప్ గురించిన కామెడీ. టైటిల్ జంటగా రాజ్‌కుమార్ - త్రిప్తి లతో పాటు ఈ చిత్రంలో మల్లికా షెరావత్, విజయ్ రాజ్, రాకేష్ బేడి, అర్చన పురాణ్ సింగ్, టికు తల్సానియా, ముఖేష్ తివారీ కూడా నటించారు. విక్కీ ఔర్ విద్యా కా వో వాలా వీడియో అక్టోబర్ 11 న థియేటర్లలో విడుదల కానుంది. అలియా భట్ జిగ్రాతో ఈ మూవీ ఢీకొంటుంది.

# 2025 లో తమన్నా-వర్మ వ్యవహారం తేలిపోతుందా!



మిల్కీబ్యూటీ తమన్నా- విజయ్ వర్మ రిలేషన్ షిప్ గురించి ప్రపంచానికి తెలిసిందే. ఇద్దరు కొంత కాలంగా డేటింగ్ లో ఉన్నారు. తమన్నాని విజయ్ ఎంతగా ఇష్టపడుతున్నాడు? అన్నది ఎన్నో సందర్భాల్లో బయట పెట్టాడు. తమన్నా సైతం అంతే ప్రేమను చూపించింది. కానీ పెళ్లి ఎప్పుడు అంటే మాత్రం సరైన క్లారిటీ రావడం లేదు. ఇద్దరి మధ్య బాండింగ్ పీక్స్ కి చేరినా పెళ్లి తేదీ బయటకు రావడం లేదనే చర్చ చాలా కాలంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో విజయ్ రెడీగా ఉన్నా? తమన్నా మాత్రం ఇప్పట్లో సిద్ధంగా లేదని ఆమె వ్యాఖ్యల్ని బట్టి అర్దమైంది. కెరీర్ పైనే దృష్టి పెట్టానని, పెళ్లి గురించి ఇంకా ఆలోచన చేయలేదు అన్నట్లు గా చెప్పుకొచ్చింది. అయితే నెట్టింట మాత్రం త్వరలో పెళ్లి జరుగుతుందని తేదీ ఇదని? వేదిక ఫలానా చోట అంటూ ప్రచారం సాగింది. అయితే ఈ ప్రచారంపై తమన్నా కాస్తంత అసంతృప్తిని వ్యక్తం చేసింది. మాకే తెలియకుండా పెళ్లి అన్నట్లు? అసహనం వ్యక్తం చేసింది. అయితే ఈ పెళ్లి తంతుకు 2025 లో ఓ ఫుల్ స్టాప్ పడిపోతుందని విజయ్ వర్మ మాటల్ని బట్టి తెలుస్తోంది. వచ్చే ఏడాది పెళ్లి గురించి పరిశీలిస్తామని అంతవరకూ ఎలాంటి ఆలోచన లేదనే విషయాన్ని తెలిపాడు. మొత్తానికి పెళ్లి ప్రచారానికి 2025 ఓ ముగింపు ..ఓ కొలిక్కి వస్తుందని తెలుస్తోంది. ఇప్పటికే ఇద్దరికి సంబంధించిన 5000 ప్రయివేట్ ఫోటోలు ఉన్నాయని విజయ్ గతంలో తెలిపిన సంగతి తెలిసిందే. ఆ పిక్స్ కేవలం తమ ఇద్దరి మధ్యనే ఉన్నాయని, బయటకు రాలేదని..అవెంతో ప్రత్యేకంగా తమ బంధానికి గుర్తుగా హైడ్ చేసినట్లు తెలిపాడు.

# బ్లాక్ పీస్ లో వైట్ పీస్ బీచ్ బ్యూటీ!



బాలీవుడ్ లో పరిణితి చోప్రా కెరీర్ నత్తనడకన సాగుతోన్న సంగతి తెలిసిందే. కెరీర్ ప్రారంభించి 14 ఏళ్లు గడుస్తున్నా? ఇప్పటి వరకూ స్టార్ లీగ్ లో స్థానం సంపాదించలేదు. వచ్చిన అవకాశాలతో సంతృప్తి పడి కెరీర్ ని ముందుకు నడిపించడం తప్పా తానో బ్రాండ్ అని మార్కెట్ లో ప్రూవ్ చేయలేకపోయింది. ఇదే క్రమంలో రాజకీయ నాయకుడు రాఘవ్ చద్దాని ప్రేమ వివాహం చేసుకుంది.ఆ తర్వాత సినిమాలు కంటున్యూ చేస్తానని ప్రకటించిందిగానీ అమ్మడికి అవకాశాలైతే వస్తున్నట్లు లేదు. ఈ మూడేళ్ల కాలంలో ఏడాదికో సినిమా చొప్పున చేసిందంతే. %-%మిషన్ రాణీ గంజ్%-..-%అమర్ సింగ్ చంకీ లాలా%-% చివరి సినిమా. ఆ తర్వాత మళ్లీ ఇంతవరకూ కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. అలా పరిణీతి చోప్రాప్రొఫెషనల్ కెరీర్ నడుస్తోంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం యమా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు వెకేషన్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులకు రెగ్యులర్ గా టచ్ లో ఉంటుంది. పెళ్లైనా అమ్మడు దూకుడు ఏమాత్రం తగ్గలేదు. తనలో అదే బ్యూటీని హైలైట్ చేస్తోంది. బీచ్ వేర్ ఫోటోల్ని షేర్ చేయడం కొనసాగిస్తుంది.

# క్యూట్ లుక్ లో కాక పుట్టించేలా!

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హాట్ అప్పిరియన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు బాలీవుడ్ కి వెళ్లిన నాటి నుంచి తన లో కొత్త యాంగిల్ ని బయటకు తీసింది. అక్కడ కల్చర్ కి తగ్గట్టు మూవ్ అవుతుంది. నార్త్ భామల నుంచి పోటీని తట్టుకుని మార్కెట్ లో నిలబడాలంటే ఆమాత్రం తప్పనిసరి. అలా చేయగల్గింది కాబట్టి నేడు సల్మాన్ ఖాన్ తో ఛాన్స్ అందుకుంది. స్టార్స్ చిత్రాల్లో భాగమవుతుంది. అప్పటి నుంచి సోషల్ మీడియా యాక్టివిటీని మరింత స్పీడప్ చేసింది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో ట్రెండ్ కి తెర తీస్తుంది. తాజాగా అమ్మడు క్యూట్ లుక్ ఫోటోలు కొన్ని షేర్ చేసింది. జర్నీ చేస్తూ క్యాబిన్ నుంచి ఫోటోలు పంచుకుంది. ఇందులో అమ్మడు తన మార్క్ చేష్టలతో అలరించింది. రెండు చేతుల వేళ్లను కలిపి లవ్ సింబల్ చేసింది. ముఖం నుంచి రకరకాల హావభావాలు ఒలికించింది. పెదాలకు లిప్ స్టిక్ తప్ప పెద్దగా మ్యాకప్ వేసుకోలేదు. నేచురల్ బ్యూటీతోనే కనిపిస్తుంది. అమ్మడు పాల నురుగుల సౌందర్యంతో తళతళలాడిపోతుంది. ఫోటోలన్ని క్యూట్ గా ఉన్నాయి. ప్రస్తుతం ఈ పిక్స్ అంతర్జాలంలో వైరల్ గా మారాయి. దీంతో కామెంట్ బాక్స్ లో పోస్టులు అంతే ఇంట్రెస్టింగ్. ఎవరి స్టైల్లో వారు ప్రపోజ్ చేస్తున్నారు. ఇక రష్మిక డిసెంబర్ లో %-%పుష్ప-2%-% తో రచ్చ చేయడానికి రెడీ అవుతుంది. రిలీజ్ కి కోసం తాను కూడా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తుంది. ఈ సినిమా ప్రచారం ప్రారంభమైతన తర్వాత రష్మిక ఎలాంటి టెక్నిక్ లతో ఎంగేజ్ చేస్తుందని ఓ సెక్షన్ ఆడియన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in